మున్సిపల్‌లో అక్రమాలపై విచారణ చేపట్టాలి

మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్, జూలై30: స్థానిక మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. గంటకు పైగా నాయకులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జి.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు, ఇరిగేషన్‌కు సంబంధించిన భూముల్లో నిర్మించిన కట్టడాలకూ అక్రమంగా ఇంటి నంబర్లు ఇచ్చి కోట్ల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. మున్సిపల్‌లో అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని కోరుతూ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారని గుర్తు చేశారు. ఇప్పటివరకు 600కుపైగా ఇండ్లకు అక్రమంగా నంబర్లు ఇచ్చారని ఆరోపించారు. అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో అవినీతి పెరిగిపోయిందని అన్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ఆర్మూర్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, ప్రజా సమస్యలపై స్పందించడం లేదని ఆరోపించారు.

కాంగ్రెస్ డిక్లరేషన్‌ను అమలుచేయాలి

కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు

నిజామాబాద్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతిపత్రం ఇస్తూ..

కామారెడ్డి/ కంఠేశ్వర్, జూలై 30 : కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలుచేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలో మంగళవారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టరేట్, నిజామాబాద్ కలెక్టరేట్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో అధికారులకు, నిజామాబాద్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతిపత్రాలు అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వినాయక్‌నగర్, జూలై 30: చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ నిజామాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బీఆర్.శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30, 2.30,6.00, 9.15
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15,6.15, 9.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం-కర్మన్‌ఘాట్ 11.15, 6.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి- కాటేదాన్ 2.15, 9.00
సనత్‌నగర్ 70 ఎంఎం ఎ/సి- ఖైరతాబాద్ 2.45, 9.30
మల్లికార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30, 2.45,6.30, 9.45
లక్ష్మీకళ 70 ఎ/సి - మూసాపేట్ 11.30, 2.45,6.30, 9.35
శ్రీరాములు 70 ఎ/సి-అంబర్‌పేట్ 11.30, 2.30,6.30, 9.30
సంగీత-ఆర్‌సిపురం 11.30, 2.30,6.30, 9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి-ఉప్పల్ 11.00, 2.00,6.00, 9.00
విజేత 70 ఎంఎం ఎ/సి-బోరబండ 11.00, 2.00,6.00, 9.00
వైజయంతి 70 ఎ/సి-నాచారం 11.00, 2.00,6.00, 9.00
సూపర్ 70 ఎ/సి-బాలాపూర్ 11.15, 2.15,6.15, 9.15
శ్రీరమణ 70 ఎ/సి-అంబర్‌పేట్ 11.00, 2.00,6.00, 9.00
సుష్మ 70 ఎ/సి-వనస్థలిపురం 11.15, 2.15,6.15, 9.15
తాళ్ళూరి 70 ఎ/సి-ఇసిఐఎల్ 11.00, 2.00,6.00, 9.00
అలంకార్ 70 ఎ/సి-లంగర్‌హౌస్ 11.00, 2.00,6.00, 9.00
భుజంగ 70 ఎంఎం ఎ/సి-జీడిమెట్ల 11.00, 2.00,6.00, 9.00
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి-మియాపూర్ 11.00, 2.00,6.00, 9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి-చిలకగూడ 11.30, 2.30,6.30, 9.30
బిఆర్ హైటెక్ 70 ఎ/సి-మాదాపూర్ 11.00, 2.00,6.00, 9.00
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి-శంషాబాద్ 11.00, 2.00,6.00, 9.00

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR నెక్టవ్ మాల్ - కూకట్‌పల్లి | PVR గచ్చిబౌలి | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | INOX పశ్చవెక్టిస్ మాల్ - కూకట్‌పల్లి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | AMB ఎఎఎ - అమీర్‌పేట్ | ASIAN CINE ఏషియన్ సినీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి | ASIAN CINE ఎంకెఎ - అత్తాపూర్ | ASIAN CINE ఏషియన్‌రాధిక - కాప్రా | ASIAN CINE జెపి ఎ/సి - చందానగర్ | ASIAN CINE పినీమార్ - ఆర్.సి.పురం | ASIAN CINE ఎం.జె.ఆర్ - నారపల్లి | ASIAN CINE షా కాంప్లెక్స్ - చింతల్ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి | CCPL - మల్కాజ్‌గిరి | CCPL - మల్కాజ్‌గిరి | CCPL - మల్కాజ్‌గిర